సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పెద్దేముల్, ఫిబ్రవరి 29: మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. ఐదు లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పెద్దేముల్ ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ నారాయణరెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు నారాయణ రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో మల్లేశం, చంద్రప్ప, శివరాజ్, శ్రీనివాస్, సురేందర్,పెద్ద రాచయ్య, వీరప్ప, శేఖర్, మహేశ్ పెంటప్ప తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

బషీరాబాద్, ఫిబ్రవరి 29 : సీసీ రోడ్డును నాణ్యతగా నిర్మించాలని మాజీ ఎంపీపీ వెంకటేష్ మహరాజ్ అన్నారు. గురువారం నీళ్లపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డును ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నరేశ్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన స్వప్న..

దోమ, ఫిబ్రవరి 29: గత సంవత్సరం బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వ హించిన గురుకుల డిగ్రీ లెక్చర్ పరీక్షా ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయగా పొలిటికల్ సైన్స్ విభాగంలో దోమ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన పాలేపల్లి స్వప్న స్టేట్ రెండో ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గ్రామస్తులు, బంధువులు ఆమెకు అభినందనలు తెలిపారు.

ఘనంగా సైన్స్ డే..

కులకచర్ల, ఫిబ్రవరి 29 : నిత్య జీవతంలో సైన్స్ చాలా ఉపయోగపడు తుందని కులకచర్ల కేసీబీవీ పాఠశాల ఎస్‌వో దేవి అన్నారు. గురువారం కస్తూర్బా గాంధీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రయో గాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవుడు లేచింది మొదటి వివిధ రకాల కార్యకలాపాల్లో పాల్గొం టాడని, ఇదంతా సైన్స్ ప్రేరేపిత క్రియలన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

చలివేంద్రం ప్రారంభం

తాండూరు, ఫిబ్రవరి 29: జమియత్ ఉలమా ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్డు దగ్గర, వినాయక్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, తాండూరు ఎమ్మార్వో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జమయత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రూ.6.89కోట్ల బడ్జెట్‌కు

పరిగి మున్సిపల్ ఆమోదం

సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అశోక్, కౌన్సిలర్లు

పరిగి, ఫిబ్రవరి 29 : పరిగి పురపాలక సంఘం 2024-25 ఆర్థిక సంవత్సరం అంచనా సాధారణ ఆదాయం బడ్జెట్‌కు పాలకవర్గం ఆమోదముద్ర వేసింది. పురపాలక సంఘం చైర్మన్ ముకుంద అశోక్ అధ్యక్షతన గురువారం బడ్జెట్‌పై పాలకవర్గం ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా రూ.6.89కోట్లు ఆదాయం అంచనా కాగా రూ.6.85కోట్లు సాధారణ వ్యయంగా అంచనా వేస్తూ బడ్జెట్ రూపొందించి ఆమోదం తెలిపారు. 2025 మార్చి 31వ తేదీ నాటికి రూ.3.61లక్షలు మిగులు బడ్జెట్‌గా పేర్కొన్నారు. ఇందులో భాగంగా 2023-24 సంవత్సరం సవరణ అంచనా ఆదాయం రూ.5.63కోట్లుగా, అంచనా సాధారణ ఖర్చు రూ. 4.90కోట్లుగా పేర్కొన్నారు. పరిగి మున్సిపాలిటీకి 2024-25 ఆర్థికత సంవత్స రంలో ఆస్తి పన్నుల రూపంలో రూ.2.25కోట్లు, దుకాణాల అద్దెల రూపంలో రూ.55.33లక్షలు, పబ్లిక్ హెల్త్, శానిటేషన్ రసీదుల రూపంలో రూ.6లక్షలు, టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా రూ.2.91కోట్లు, ఇంజినీరింగ్ విభాగం ద్వారా రూ.38 లక్షలు ఆదాయం చేకూరుతుందని అంచనా వేయడం జరిగింది. అలాగే నాన్ ప్లాన్ గ్రాంట్‌ల రూపంలో రూ.77.59లక్షలు, ప్లాన్ గ్రాంటుల ద్వారా రూ.10లక్షలు, ఇతర గ్రాంటుల ద్వారా రూ.9.10కోట్లు, అన్ని కలిపి సుమారు రూ.16.14కోట్లు రావచ్చని పేర్కొన్నారు. ఇదిలావుండగా ఈసారి ఉద్యోగుల వేతనాలకు రూ. 1.82కోట్లు, పారిశుద్ధ్య పనుల నిర్వహణకు రూ.84.30లక్షలు, విద్యుత్‌చార్జీలకు రూ. 12లక్షలు, పది శాతం గ్రీన్ బడ్జెట్ కోసం రూ.69.39లక్షలు ఉంటుందని బడ్జెట్‌లో పొందుపరిచారు. నాన్ ప్లాన్ గ్రాంట్స్ కింద రూ.77.59లక్షలు, ప్లాన్ గ్రాంట్‌ల కింద రూ.10లక్షలు, ఇతర గ్రాంట్‌ల ద్వారా రూ.9.10కోట్లు, మొత్తం రూ. 16.84కోట్లు ఖర్చుకు సంబంధించి రూపొందించిన బడ్జెట్‌కు పాలకవర్గం ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమీషనర్ వెంకటయ్య, వైస్ చైర్పర్సన్ కె.ప్రసన్నలక్ష్మీ, కౌన్సిలర్లు వాసియా తబసుమ్, అర్చన, బి.నాగేశ్వర్, టి. వెంకటేశ్, జి.రాములమ్మ, ఎదిరె కృష్ణ, ఖాజా బద్రోద్దీన్, ఎ.అనుసూయ, సమీనా బేగం, కో-ఆప్షన్ సభ్యులు ముకుంద శేఖర్, ముజమిల్, అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ సెకండియర్ పరీక్షలు

కొడంగల్: హాల్ టికెట్ నంబరు చూసుకొంటున్న విద్యార్థినులు.

కొడంగల్, ఫిబ్రవరి 29: ఇంటర్ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్‌లో తెలుగు, హిందీ, సంస్కృత పరీక్ష సజావుగా జరిగింది. సెంటర్‌లో మొత్తంగా 512 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 501 మంది హాజరైనట్లు పరీక్షల పర్యవేక్షకులు మధుసూదన్‌రెడ్డి తెలిపారు.

పెద్దేముల్: ఇంటర్ సెకండియర్ పరీక్షలలో భాగంగా మొదటి రోజు తెలుగు పరీక్షకు మొత్తం 228 మంది విద్యార్థులకు గాను, 220 మంది విద్యార్థులు హాజరయ్యారు. మండల తహసీల్దార్ కె.కిషన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజురెడ్డి పర్యవేక్షించారు.

కులకచర్ల: కులకచర్ల మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర కళాశాలలో 224 మంది విద్యార్థులు, వివేకానంద జూనియర్ కళాశాలలో 173 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. కులకచర్ల ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి, ఎంపీడీవో రమేశ్‌నాయక్, తహసీల్దార్ మురళీధర్ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు.

పరీక్ష సమయాల్లో ఎలాంటి ఒత్తిడికి లోను కావొద్దు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జహీర్ పాషా

పెద్దేముల్, ఫిబ్రవరి 29 : పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం అయ్యే విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలను రాయాలని ఏఎస్‌జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ జహీర్ పాషా అన్నారు. గురువారం మండల పరిధిలోని ఇందూరులోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ''పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి-ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలి'' అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్‌జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ జహీర్ పాషా మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం అయ్యే విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదువుకొని ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలను రాయాలని సూచించారు. వార్షిక పరీక్షల్లో ఉన్నత ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా బహుమతులను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

దొంగ అరెస్టు.. 12 బైక్‌లు స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

తాండూరు రూరల్, ఫిబ్రవరి 29 : బైక్‌ల దొంగను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం తాండూరు రూరల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం.. కలబురిగి జిల్లా.. సేడం తాలుకాలోని కురుగుంటకు చెందిన బొస్లి నిఖిల్ (21) గురువారం ఉదయం 5 గంటలకు బైక్‌పై వెళ్తున్నాడు. వాహనాల తనిఖీల్లో భాగంగా కరణ్‌కోట పోలీసులు గౌతాపూర్ క్రాస్ రోడ్డు మార్గంలో బైక్‌పై వెళ్తున్న నిఖిల్‌ను కాగితాలు చూయించాలని కోరారు. బొస్లి నిఖిల్ బైక్‌కు సంబంధించిన కాగితాలు చూయించకపోవడంతో పోలీసులకు అనుమానం వచ్చి పోలీసు స్టేషన్‌కు తరలించి విచారించడంతో అసలు విషయం బయటపడింది. తెలంగాణలోని వివిధ పట్టణాల్లో నాలుగు నెలల నుంచి 12 బైక్‌లను అపహరించినట్లు ఒప్పుకున్నాడు. తాండూరు, వికారాబాద్, హైదరాబాద్, మోమిన్‌పేట, మన్నెగూడ, బాల్‌నగర్ తదితర ప్రాంతాల్లో మొత్తం 12 బైక్‌లను దొంగిలించాడు. నిందితుడు బైక్ మెకానిక్ కావడంతో సులభంగా బైక్‌లను దొంగతనం చేసేవాడు. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో బైక్‌ల దొంగతనాలకు పాల్పడినట్లు డీఎస్పీ తెలిపారు. బైక్‌ల దొంగను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించామన్నారు. 12 బైక్‌లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. సమావేశంలో రూరల్ సీఐ అశోక్, ఎస్సై విఠల్‌రెడ్డి తదితరులు ఉన్నారు. బైక్‌ల దొంగను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ దస్తప్ప ముదిరాజ్, అశోక్, శ్రీనివాస్, ప్రతాప్‌సింగ్‌లను డీఎస్పీ అభినందిస్తూ, రివార్డు అందజేశారు.

ఈవీఎంలపై అవగాహన కల్పించండి

ఈవీఎం, వీవీ ప్యాట్‌లపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్, ఫిబ్రవరి 29 : రానున్న ఎన్నికల్లో ఓటింగ్ వేసేందుకు ప్రతి ఓటరు ఈవీఎం, వీవీ ప్యాట్‌లపై అవగాహన కలిగి ఉండేవిధంగా అన్ని పార్టీల నాయకులు దృష్టి సారించాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాపై అన్ని పార్టీల ముఖ్యనాయకులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అన్ని పార్టీల నాయకులు ఓటర్లకు ఈవీఎం, వీవీ ప్యాడ్‌లపై అవగాహన కల్పించే విధంగా సహాయపడాలని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంటరీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఈవీఎం, వీవీ ప్యాట్‌లపై అవగాహన కల్పించేందుకు యంత్రాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఓటర్లకు వాటి ఉపయోగాన్ని వివరించడంతో పాటు వాటి వాడకంపై కూడా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్, ఆయా పార్టీల నాయకులు రమేశ్‌బాబు, గుల్షన్, చంద్రప్ప, ఇందనూర్ బషీర్‌లతో పాటు రెవెన్యూ సిబ్బంది గోపాల్ పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం

నవగ్రహ విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్న అర్చకులు

కొడంగల్, ఫిబ్రవరి 29: మున్సిపల్ పరిధిలోని కార్గిల్ కాలనీలో వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు మూడు రోజుల పాటు వైభవంగా కొనసాగాయి. కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పాటు జలదివాసం, ధాన్యదివాసంతో పాటు గణపతి పూజ, హోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గురువారం చివరి రోజు ఆంజనేయస్వామి గరుడ స్తంభం మంగళస్నానం, అభిషేకం, హోమం, మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. దాతల సాయంతో నూతన ఆలయాన్ని నిర్మించి వీరాంజనేయ, గణపతి, నాగ, నవగ్రహ విగ్రహాలను ప్రతిష్ఠించారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు పండుగ వాతావరణంలో కొనసాగాయి. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, పీఏసీఎస్ అధ్యక్షుడు కటకం శివకుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వీరాంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులతో పాటు కార్గిల్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సామాజిక తనిఖీ

మండలానికి చేరుకున్న సామాజిక తనిఖీ బృందం

పెద్దేముల్, ఫిబ్రవరి 29: మండల పరిధిలోని గ్రామాల్లో జరిగిన ఉపా ధి హామీ పనులకు సంబంధించి శుక్రవారం నుంచి సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఏపీవో నర్సింహులు తెలిపారు. 2022 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2023 మార్చి 31వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఆయా గ్రామాల్లో చేపట్టారు. ఈ పనులకు సంబంధించి సామాజిక తనిఖీని నిర్వహించడానికి బృం దం సభ్యులు వచ్చారని తెలిపారు. మండలంలో మొత్తం 37 పంచాయతీలు ఉన్నాయని, మొదటి విడుతలో 16 గ్రామాలు, రెండో విడుతలో 17 గ్రామాల్లో చేపట్టిన పనులను పరిశీలించి తనిఖీ చేస్తారని తెలిపారు. ఈ బృందంలో ఎస్ఆర్పీతో పాటు 10 మంది డీఆర్పీలు, గ్రా మానికి ఇద్దరు చొప్పున విలేజ్ సోషల్ ఆడిట్ అసిస్టెంట్లతో గ్రామాల వారీగా పనలను పరిశీలించి తనిఖీ చేస్తారన్నారు. ఆయా గ్రామాల్లో స్థానికంగా ఉండే ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు సామాజిక బృందానికి సహకరించాలని సూచించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Kodangal Village కి చెందిన Smt. K. Padma W/o Harinath Rao, age 40 years, Occ: Business, R/o H.No.1-82, Kodangal Village, Kodangal Mandal, Vikarabad Dist. **Applicant/ Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయ గలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ వారు పెద్మూల్లో ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot bearing No.1-84, constructed in open residentail plot admeasuring 94.80 Sq. Yrds., plinth area 628 SFT., situated at Kodangal Village, Kodangal Mandal, Vikarabad Dist., which is bounded as under: **East:** House of Adki Ashok, **West:** House of Seethaiah, **North:** 20Ft wide road, **South:** Common wall of Seethaiah

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

పూడూరు,ఫిబ్రవరి 29: దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని ఎంపీపీ మల్లేశం పేర్కొన్నారు. పూడూరు మండలం కంకల్ గ్రామంలోని శ్రీ వీరభద్రేశ్వరస్వామి దేవాలయం పునర్ నిర్మాణంతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. గత మూడు రోజుల నుండి దేవాలయంలో ప్రత్యేక పూజలతో పాటు పలు విగ్రహ ప్రతిష్ఠలు చేశారు. గురువారం రోజు దేవా లయంలో ప్రత్యేక పూజలతో పాటు యజ్ఞం నిర్వహించారు. వచ్చే నెల శివరాత్రి వరకు దేవాలయంలో పలు పూజా కార్యక్రమాలు కొనసాగనున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ పూజ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. నిత్యం భజనలు,సంకీర్తనలు, దేవాలయ చరిత్ర వంటివి భక్తులకు వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులే కాకుండ పలు జిల్లాల నుండి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

పరిగి టౌన్, ఫిబ్రవరి 29 : భావ ప్రకటనా స్వేచ్ఛను హరిస్తే ఊరుకునేది లేదని ప్రజా సంఘాల నాయకులు తేల్చి చెప్పారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దోమ మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామ శివార్లలోని భూమి విషయంలో పోలీసు అధికారులు జిల్లా ఎస్పీకి తప్పుడు సమాచారం అందించారని వాస్తవాలు తెలుసుకుని బాధితులకు న్యాయం చేయాలని వారు జిల్లా ఎస్పీని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి గోవింద్‌నాయక్, జీవీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అందజేత

ధారూరు, ఫిబ్రవరి 29: సీఈఈఆర్ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకొని బాధితులకు అందజేసినట్లు ధారూరు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. గురువారం ధారూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఆరు నెలల క్రితం మండల కేంద్రానికి చెందిన నర్సింహులు సెల్‌ఫోన్, ఆదే గ్రామానికి చెందిన కుమ్మరి బిచ్చయ్య ఈ నెల 12న ధారూరు మార్కెట్‌లో చోరికి గురైందని ఫిర్యాదులు రావడంతో సీఈఈఆర్ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గుర్తించి బాధితులకు అందించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

యాలాల, ఫిబ్రవరి29: తాండూరు బస్టాండ్ సమీపంలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి(60) మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుని వద్ద చించోలి నుంచి వచ్చినట్లు బస్సు టికెట్‌ను పోలీసులు గుర్తించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 8712670049 కు సమాచారమందించాలన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదకరంగా ట్యాంకు... ఎవరూ వెళ్లవద్దు

కులకచర్ల, ఫిబ్రవరి 29 : ముజాహిద్‌పూర్ గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న ట్యాంకు దగ్గరకు ఎవ్వరు వెళ్లకూడదని గ్రామ ప్రత్యేక అధికారి కరీమ్ అన్నారు. గురువారం ముజాహిద్‌పూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శితో కలిసి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రమాదకరంగా మారిన ట్యాంకు దగ్గరకు ఎవ్వరు కూడా వెళ్లకూడదని తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిధుల సమీ కరణ మేరకు ట్యాంకును మరమ్మతులు చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. 1982లో కట్టిన ట్యాంకు 10 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉందని ట్యాంకు దగ్గర ప్రజలు ఎవ్వరు వెళ్లరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

LOST

★ I, VISHLAVATH SURESH, S/o. Vishlavath Balram, R/o. H.No. 2-93/2, Pallechelka Thanda, Kadthal, Rangareddy-509 321, T.S. I Lost My Original Passport bearing No. W1706230, while travelling from Yacharam to Hyderabad on 10-02-2024. If anybody found, pls. Cont: 8340040054.
NT-319749

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

BEFORE THE FAMILY COURT JUDGE AT TIRUVALLUR
HMOP. No. 235 of 2023

R. Rajesh .... Petitioner
-Vs-
Mrs. Sony Emandi .... Respondent

To,
Mrs. Sony Emandi,
W/o. R. Rajesh (D/o. Narsing Rao), C-2 Block, Ground floor, No.108, Devender Nagar Colony, Uppal, Medchal, Telangana-500039.

NOTICE

Kindly take notice that, the Petitioner above named has filed a petition against you for divorce thereby to dissolve the marriage held between you and the petitioner on 11-07-2019 and the said petition in HMOP. No. 235 of 2023 stands posted on 27-03-2024 for your appearance.

You are therefore hereby informed to appear either in person or through your counsel and put forth your objections if any on 27-03-2024 at 10.30 A.M, before the Family Court Judge at Tiruvallur failing which the petition will be decided on merits, in your absence.

Sd/- **R. Damodaran**, B.Sc., B.L., **Counsel for Petitioner, Tiruvallur-602 001.**

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 29 : మండలంలోని వడిచెర్ల గ్రామానికి చెందిన శివస్వాములు గురువారం శ్రీశైలానికి పాదయాత్రగా తరలి వెళ్లారు. శివదీక్ష చేపట్టిన స్వాములు గురువారం ఉదయం గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి ఇరుముడులు కట్టుకున్నారు. అనంతరం వారు పాదయాత్రగా శ్రీశైలానికి వెళ్లారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కులకచర్ల, ఫిబ్రవరి 29 : మండల కేంద్రానికి చెందిన బైరం వెంక టయ్య మృతి చెందడంతో డీసీసీ ఉపా ధ్యక్షుడు భీంరెడ్డి వారి కుటుం బసభ్యులను పరామర్శించి అంత్యక్రియల కోసం రూ. ఐదువేలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి సహాయం అందించేందుకు పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల ఎంపీటీసీ చెలిమిళ్ల ఆనందం, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేశ్, నాయకులు కడుమూరు రాంరెడ్డి, వెంకటయ్యగౌడ్, రాములుగౌడ్, కృష్ణయ్య, రాములు, అక్బర్, శ్రీనివాస్, నర్సింలు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా బొంబాయి నాగేశ్వర్

పరిగి, ఫిబ్రవరి 29 : పరిగి పురపాలక సంఘంలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా 6వ వార్డు కౌన్సిలర్ బొంబాయి నాగేశ్వర్ ఎన్నికయ్యారు. గురువారం బొంబాయి నాగేశ్వర్‌ను బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఫ్లోర్ లీడర్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, వైస్ చైర్‌పర్సన్ కె.ప్రసన్నలక్ష్మీ, కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

దోమ, ఫిబ్రవరి 29 : దోమ మండల పరిధిలోని మెట్టుగడ్డ తండా ప్రాథమిక పాఠశాలను కిష్టాపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం లాల్యానాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలతో పాటు పలు రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో తెలుగు, ఇంగ్లిష్, గణితం తదితర సామర్థ్యాలను విద్యార్థులతో బ్లాక్ బోర్డుపై రాయించి, చదివించి పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో పాటు మంచి విద్యను అందించాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. విద్యార్థుల అభ్యసనకు ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనోపకరణాలను పరిశీలించి ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ సీఆర్‌పీ రెడ్యానాయక్, హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయుడు రాకేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠాపన

మర్పల్లి, ఫిబ్రవరి 29: మండలంలోని కోటమర్పల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ, పరశురాముల విగ్రహాల ప్రతిష్ఠాపన గురువారం వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం శ్రీరేణుక ఎల్లమ్మ, పరశురాముల విగ్రహాల ప్రతిష్ఠాపన చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రజాప్రతినిధులు, నేతలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962